


విక్రమార్కుడి భుజంపై నించి ఒక్క దూకు దూకి శవంతో సహా చెట్టు మీదికి ఎగబాకి ఎక్కి కూర్చుని వికవికమని నవ్వేసి బేతాళుడు అన్నాడు

"ఈ ఆట ఏం బాగాలేదు గురూ. నువ్వు నన్ను చెట్టుమీదనించి దింపడం నేనో కథ చెప్పడం అన్నీ వినేసి ఓ చచ్చు సమాధానం నువ్వు చెప్పడం పరమబోరుగా వుంది".

"ఏడిశావు- నీ ఆటలేం నా దగ్గర సాగవు నిన్ను శవంతో సహా పాతిపెట్టందే నేనూరుకొంటా ననుకొన్నావా? దిగు. ముందు చెట్టు దిగు" అని గద్దించాడు విక్రమార్కుడు.

"నా పేరింటేనే గుండె పగిలి చస్తార్రా మీ మనుషులు నాతో వెర్రిమొర్రి వేషాలు వేయకు నువ్వింతకాలం నన్ను చెట్టుమీంచి దింపడం మోసుకుపోవటం సరదాగావుండి వూరుకొన్నాను. అదీకాక నా దగ్గర బోలెడన్ని కథలు నేర్చుకొన్నావు నా దగ్గర ప్లాట్లు అన్నీ అయిపోయినాయి అంచేత నువ్వే నాకో కథ చెప్పు లేకపోతే నిన్ను చికెన్ తిన్నట్లు తినేస్తాను" అన్నాడు బేతాళుడు.

"నాకు మంచి కథలు రావు" అన్నాడు విక్రమార్కుడు

"పోనీ నువ్వు చందు సోంబాబు పేరిన్నావా?"

"విన్నాను"

"సెక్సు కథలు రాస్తాడంగా'

"ఎవరు చెప్పారు?"

"ఒకళ్ళు చెప్పేదేమిటి? ఆంధ్రప్రదేశ్‌లో అందరికీ తెలుసు"

"అయితే!"

"అతను రాసినవి నువ్వేమన్నా చదివితే ఓ కథ చెప్పు" అడిగాడు బేతాళుడు.

"పోయి అతన్నే అడుగు"

"అడిగేవాడ్నే కాని వాడు ఏ నాంచారమ్మో బేతాళుడ్ని రేప్ చేసిందని రాస్తాడని నాకు భయం వాడలా రాసే ఇక నన్నంటే భయమూ భక్తీ ఎవరికినా వుంటాయా మరి?

"అదీ నిజమే

# చెత్తకథ



**చందుసోంబాబు**

"ఈ వారం ఏదో వారపత్రికలో కథ రాశాడే. అది చెప్పు" అన్నాడు బేతాళుడు

"ఆ కథ చదివాను చెత్తకథ బాగోదు"

"చెత్తకథ?"

"అవును"

"అయితే చెత్తకథ ఎలా వుంటుందో విని తీరాల్సిందే చెప్పు"

"చెప్పను"

"చెప్పకపోతే నీ తల నూటపదహారు చెక్కలవుతుంది ఇది నా శాపం"

"సరే విని ఏడువు"

బేతాళుడు వికవికనవ్వి వినడం మొదలు పెట్టాడు.

* * *

సుబ్బారావు షోగ్గానూ, చిలకలానూ తయారయి బయటికి వెళ్ళడానికి రెడీ అవుతున్నాడు. చిట్టి అది చూసి కంగారుగా అడిగింది.

"నాకో పక్క పరీక్ష వుంటే ఎక్కడికిరా వెళ్ళిపోతున్నావు పరీక్ష సెంటర్ కూడా కొత్త నాకు కాస్త తోడు రారా అన్నయ్యా!"

ఆ మాటలకి సుబ్బారావు మండిపడిపోయాడు.

"సెంటర్ కొత్త అయితే వెళ్ళడానికేంకొత్త? రిక్షావాడికో రూపాయిస్తే వాడే తీసుకెళ్తాడు"

"నువ్వొస్తే ధైర్యంగా వుంటుందిరా" అంది చిట్టి

"ఏమే. నీకు నేను మరీ బేవార్సుగాడిలా కనబడుతున్నానా? అవతల నాకు బోలెడంత పనుంది నీదారి నీది నాదారి నాది" అన్నాడు.

"అమ్మా, అన్నయ్య నాకు తోడు రాడటే" అంది చిట్టి దిగులుగా.

"వాడినడిగినా ఆ గోడనడిగినా ఒకటే. వెళ్ళనీ వెధవని. దేశోపకారం మాటలు చెపుతాడే గానీ ఇంట్లోవాళ్ళు కనబడి ఏడిస్తేగా? వెనకటికొకడు కన్నతల్లికి కూడు పెట్టని వాడు సవతి తల్లికి గాజులు చేయించాట్ట" అంటూ వంటగదిలోకి వెళ్ళిపోయిందామె

సుబ్బారావు రోడ్డుమీదికొస్తూనే అతనికి బస్సు ఖాళీగా దొరికింది. అరగంటలో పంజగుట్టకి చేరుకున్నాడు. అతను వడివడిగా నడుస్తున్నాడు

బాలా త్రిపురసుందరి ఇంట్లో ఉందో లేక పరీక్షకి వెళ్ళిపోయిందో?

క్రితం రోజు సుందరికి చెప్పాడు సుబ్బారావు తొమ్మిదిగంటలకల్లా వచ్చి పరీక్షకి దగ్గరుండి తీసుకెళతానని దగ్గరే వుండి పరీక్ష రాయిస్తానని చెప్పి వచ్చాడు తొమ్మిది దాటి పది నిమిషాలైంది. సుందరికి సుబ్బారావు మాటంటే బోలెడంత గురి. తల్లిమాటని కాదంటుంది తండ్రి మాటని తోసి పుచ్చుతుంది. కానీ సుబ్బారావు మాటంటే వేదం సుందరికి

సుందరి అన్న బసవరావు సుబ్బారావూ మంచి స్నేహితులు అనుకోకుండా బసవరావు మిలిట్రీలో చేరిపోయాడు

బసవరావు తల్లి శంకరమ్మ.

తండ్రి అవధాని

సుబ్బారావుని వాళ్ళు రెండో కొడుకుగా చూసుకుంటున్నారు వాళ్ళ ఒక్కగానొక్క కూతురు సుందరికీ సుబ్బారావంటే ప్రాణం. మూడు సందులు తిరిగి సుందరి వాళ్ళ ఇల్లు చేరాడు సుబ్బారావు ఆయాసపడుతూ.

"అమ్మా, అన్నయ్య వచ్చేశాడు" అరిచినంత

పని చేసేసింది సుందరి ఆనందంగా.

"నువ్వు వస్తావో రావో అని సుందరి కంగారుపడిపోతోంది నాయనా!" అంది శంకరమ్మ నవ్వుతూ.

"పిడుగులు పడుతున్నా, వాన వస్తున్నా వస్తానని మన సుందరికి తెలుసుకదమ్మా!" అన్నాడు సుబ్బారావు (అన్నయ్య)

"తెలుసు. ఓ పక్క చిట్టి పరీక్ష రాస్తుంది కదా! దాన్ని తీసుకెళ్ళలేవేమోనని" అనుమానాన్ని వ్యక్తపరచింది శంకరమ్మ

"దానికి పూళ్ళొ ప్రతి సందూ తెలుసు నేను వెంట వస్తానంటే మాత్రం రానిస్తుందా? దానికి నామోషీ. పాపం మన సుందరి అమాయకురాలు అందుకే వచ్చేసాను" అన్నాడు.

"వెళ్ళొస్తానమ్మా" అంది సుందరి రెడీ అవుతూ.

సుందరిని వెంటబెట్టుకుని బయటికి నడిచాడు సుబ్బారావు.

ఆటోరిక్షాని పిలిచి సుందరిని ఎక్కించి తనూ ఎక్కాడు సుబ్బారావు. ఆటో కదిలింది.

"ఏమ్మా, బాగా చదివావుకదా, భయం ఏమీ లేదుగా!" అని సుందరి వీపుపైన నిమిరాడు సుబ్బారావు

సుబ్బారావు తొడపైన చెయ్యివేసి—

"బాగానే చదివానన్నయ్యా" అంది సుందరి.

"అదేనమ్మా నాకు కావల్సింది" సుందరి భుజంపైన చెయ్యివేసి దగ్గరగా కూర్చున్నాడు (అన్నయ్య) సుబ్బారావు.

"అన్నయ్యా!" సుబ్బారావు (అన్నయ్య) కళ్ళల్లోకి చూస్తూ పిలిచింది సుందరి.

"ఏం తల్లీ. నాకు ఏమన్నా చెప్పాలనుకుంటున్నావా?" (ఆమె చెంపని నిమురుతున్నాడు అన్నయ్య).

"అవునన్నయ్యా, మా ఫ్రెండ్ నాంచారమ్మకి నువ్వు కలలోకి వచ్చావట! దాన్ని నువ్వు కలలో ముద్దుపెట్టుకున్నావట!" అని పకపకా నవ్వుతూంటే (సుందరిని ఆనుకుని కూర్చున్నాడు అన్నయ్య) సుబ్బారావు అన్నాడు—

"ఏమోనమ్మా. నాకసలు మీ నాంచారి పద్ధతులు ఏమీ నచ్చవు అలాంటి పిల్లకి కాస్తంత దూరంగా వుండు తల్లీ"

"అలాగే. కానీ నువ్వంటే దానికి చాలా ఇష్టం అట! వారానికి కనీసం అయిదుసార్లన్నా నువ్వు కల్లో కొస్తావని చెప్పింది"

సుందరి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు సుబ్బారావు (అన్నయ్య). రెండో చేత్తో ఆ చేతిని ఆప్యాయంగా నిమిరాడు. మెత్తగా, నున్నగా, తెల్లగా, నాజుగ్గా వున్న ఆ చేతిని పరీక్షగా చూసి ఆవేదనతో విలవిల్లాడిపోతూ—

"చూడమ్మా, నువ్వెందుకో చిక్కిపోతున్నావు పాలకోవాలా వుండే నీచేతులెలా అయిపోయినాయో చూడు! ఎపరన్నా డాక్టర్ దగ్గరకెళ్ళి మంచి టానిక్ తీసుకోవాలి" అన్నాడు (అన్నయ్య) సుబ్బారావు

"పరీక్షలయిపోనీ అన్నయ్యా!" అన్నది సుందరి (చెల్లెలు).

పరీక్ష రాసే కాలేజీ రావడంతో ఆటో ఆగిపోయింది

అన్న సుబ్బారావు, చెల్లి సుందరి ఆటో దిగారు.

సుందరి నెంబరు ఏ నెంబరు హాల్లో వుందో చూసి సుందరి చెయ్యి పట్టుకుని తీసుకెళ్ళి, ఆమెని సీట్లో కూర్చోబెట్టి—

"ఆల్ ది బెస్ట్ తల్లీ!" అని దీవించాడు.

సుందరి ఆరాధనతో చూసింది. అక్కడ్నుంచి కదల్లేక కదల్లేక బయటకి వచ్చేశాడు సుబ్బారావు

* * *

"అన్నయ్యా!" పిలిచింది సొంత చెల్లెలు చిట్టి

"ఏమిటీ?" చిరాగ్గా అడిగాడు సుబ్బారావు

"నాకు తలనొప్పిగా వుందిరా! వెళ్ళి, ఓ సారిడాన్ బిళ్ళ తెచ్చిపెట్టరా" అడిగింది చిట్టి

"నీ బోడి తలనొప్పికి ఒకడు వెళ్ళి సారిడాన్ బిళ్ళ కూడా తేవాలా? అమృతాంజనం రాసుకో అదే పోతుంది" విసుగ్గా అన్నాడు.

"అది రాసినా పోవడంలేదురా, వళ్ళు కూడా వేడిగా వున్నట్టుంది. జ్వరం వస్తుందేమో! డాక్టర్

క్రితం రోజు సుందరికి చెప్పాడు సుబ్బారావు. తొమ్మిది గంటలకల్లా వచ్చి పరీక్షకి దగ్గరుండి తీసుకెళతానని దగ్గరే వుండి పరీక్ష రాయిస్తానని చెప్పివచ్చాడు. సుందరికి సుబ్బారావు మాటంటే బోలెడంత గురి.



## అచ్చులో....

అచ్చులో తన పేరు, ఫొటో చూసుకోవాలని భారతికి తెగ ఉబలాటం. కానీ ఆమె రచనలు దాకెట్ వేగంతో తిరుగుటపాలో వచ్చేస్తూండేవి

విసిగిపోయిన భర్త భాగ్యారావు ఓరోజు "వారపత్రికలో నీఫోటో. పేరు పడ్డాయి చూసుకో..." అన్నాడు.

"నా కథ పడిందా?" అంటూ పేజీలు తిప్పిన భారతి కొయ్యబారిపోయింది

"కనబడుటలేదు" అని ఆమె ఫొటో అచ్చువేశారు.

-పి. ఇందిరాదేవి (సికింద్రాబాద్)

దగ్గరకి తీసుకెళ్ళు' అంది తల్లి

"సిజనే అట్టా ఏడ్చింది జ్వరం లేదు గిరం లేదు. ముసుగుతన్ని పడుకుంటే అదే పోతుంది" అన్నాడు సుబ్బారావు అట్టవేసి చదువుకుంటున్న 'మదనలీల' పుస్తకంలోకి తల దూరుస్తూ

"వాడికి చెప్పినా ఆ గోడకి చెప్పినా ఒకటేనే! మీ నాన్నగార్ని రానీ. పంపిస్తాను" అంది చిట్టి తల్లి అన్నపూర్ణమ్మ

చిట్టి తలూపింది సుబ్బారావు ఒకే. పోతున్న చెల్లెలు సుందరిని గుర్తుచేసుకుంటూ మదనలీల చదువుకుంటున్నాడు

* * *

సుబ్బారావు రావడం చూసి కుంటుకుంటూ లోపలికొస్తూ

"అమ్మా అన్నయ్య వస్తున్నాడే" అంది సుందరి

అప్పటికే సుబ్బారావు లోపలికొచ్చేశాడు.

"ఏంపిన్నీ సుందరి కుంటుతోందే' ఏమయింది?" అడిగాడు ఆందోళనగా

"బర్మా తుమ్మముల్లు గుచ్చుకొంది నాయనా, వెళ్ళి ఇంజక్షన్ చేయించుకుని రావేఅంటే కదలడం లేదు. వాళ్ళనాన్నగారేమో హాగేళారు ఓ పక్క"

కుర్చీలో కూర్చుని మూలుగుతోంది సుందరి.

సుందరి దగ్గరగా నడిచాడు సుబ్బారావు

"నీకు ముల్లు గుచ్చుకొందా సుందరీ ఎంత పని జరిగిందమ్మా, నీ కాల్లో ముల్లుదిగితే అది నా గుండెలో దిగినట్లుందమ్మా. ఏదీ నీ కాలు కాస్త ఎత్తి నాకు చూపించమ్మా" అన్నాడు గాద్గదికంగా



## నిద్రలేపవూ

తీర్థయాత్ర మొదటిసారి పురిటికి పుట్టింటికి వచ్చింది పరిమళ. పురిటినొప్పులతో నిండిన కూతుర్ని అపురూపంగా చూసుకుంటోంది తల్లి.

"అమ్మా! నాకు బిడ్డపుట్టే సమయంలో నిద్రపోతుంటావేమో, లేపమ్మా" అంది ముద్దుగా తల్లితో పరిమళ.

"ఆ సమయంలో నిన్ను నేను నిద్రలేపక్కర్లేదు; నువ్వే ఊరందర్నీ నిద్రలేపుతావు" అంది తల్లి.

-పి. ఇందిరాదేవి (సికింద్రాబాద్)

అతని గొంతులోని బాధని అర్థం చేసుకొని సుందరి తల్లడిల్లిపోయింది

సుందరి బాధతో మూలుగుతూ కాలుని పైకి లేపి సుబ్బారావుకి చూపించింది.

సుబ్బారావు (అన్నయ్య) ఆమె అరికాలుని రెండు చేతులతో పట్టుకున్నాడు. ముల్లుదిగిన చోట చేత్తో బాధగా నిమిరాడు కాలుకాస్త వాపు తేలింది.

"నీకొచ్చిన భయంలేదు. నీ కాలులోంచి ఆ ముల్లుని బయటికి లాగి కాల్చిపారేసి ఆ బూడిదని నీళ్ళలో కలిపి తాగేస్తాను పదమ్మా డాక్టరు దగ్గరకి తీసుకెళతాను" అన్నాడు ఓదార్పుగా.

"నేను నడవలేనన్నయ్యా" అంది సుందరి ఎత్తుకుని తీసుకెళ్ళతావా అన్న ధోరణిలో.

"అలా రోడ్డుదాకా కాస్త ఆపస్తే పదతల్లీ, అక్కడ్నుంచి రిక్షాలోనో, ఆటోలోనో వెళదాం" అన్నాడు (అన్నయ్య) సుబ్బారావు

సుందరి లేచి నిలబడి

"అబ్బ" అంది.

"అన్నయ్య చెయ్యి పట్టుకుని నడువు", అంటి శంకరమ్మ.

సుందరి సుబ్బారావు చేతిని పట్టుకుంది. సుందరి చేత మెల్లగా అడుగులు వేయిస్తూ రోడ్డు మీదకి తీసుకొచ్చాడు సుందరిని (అన్నయ్య) సుబ్బారావు

అప్పటికే చీకటి పడింది. పక్కసందులోకి తిరిగేక చేతి - ఆమె అతని భుజంపైన వేసింది. సుబ్బారావు తన చేతిని ఆమె నడుంచుట్టూ వేసి "జాగ్రత్తగా నడువు తల్లీ" అన్నాడు.

మెత్తగా నరగ దూదిలా వున్న ఆమె పొట్టలోకి అతని చేతివేళ్ళు గట్టిగా నొక్కుకోంటున్నాయి.

బస్‌స్టాపు దగ్గర ఆటోలు లేవు ఓ డొక్కు రిక్షా మాత్రం వుంది. రిక్షాని పిలిచి

"హిమయత్‌నగర్ వస్తావా?" అడిగాడు.

"చలియే సాబ్" అన్నాడు రిక్షావాడు

"అంతదూరం ఎందుకన్నయ్యా ఎర్రమంజిల్ దగ్గర డాక్టరున్నాడుగా" అంది సుందరి.

"వద్దమ్మా, ఆ డాక్టర్‌కీ నాకూ సరిపడదు" అని చెప్పాడు.

"అయితే పదన్నయ్యా" అంది సుందరి (చెల్లెలు)

ఆమెని జాగ్రత్తగా రిక్షా ఎక్కించి తనూ ఎక్కి కూర్చున్నాడు.

రిక్షా బాగా ఇరుకుగావుంది. టాపు నెత్తికి తగులుతోంది. ఆమెని అతుక్కుపోయి కూర్చుని ఆమె వీపు వెనకనించి చేతిని వేసి ఆమె పొట్టపైన చేత్తో రాస్తున్నాడు (అన్నయ్య) సుబ్బారావు

రిక్షా నిక్కుతూ, మూలుగుతూ వెళుతోంది

"దగ్గర్లో వున్న డాక్టర్ని వదిలి అంతదూరం ఈ రిక్షాలో ఎందుకన్నయ్యా" అంది సుందరి

"నీతో నేను పెంచుకొన్న అనుబంధం నీకింకా తెలీదు చెల్లీ, నీకు సరైన వైద్యం చేయించకపోతే కాలు సెప్టిక్ అవుతుంది. నీ అందమైన కాలికేమన్నా జరిగితే నా గుండె పగిలిపోతుంది తల్లీ, ఈ రిక్షా సాక్షిగా చెబుతున్నాను నువ్వు నా ప్రాణానివి" ఆ మాటలంటున్నప్పుడు అతని గొంతు వణికింది,

"నువ్వెంత మంచివాడివన్నయ్యా, మా బసివిగాడు కూడా నన్నింత ప్రేమగా చూడడు" అంటూ అతని భుజంపైన తలవాల్చేసింది సుందరి

రిక్షా ఖైరతాబాదు మార్కెట్ దాటుతోంది.

"అన్నయ్యా, ఇక్కడెదో డిస్పెన్సరీ వుంది" అంది సుందరి

"వద్దమ్మా, ఆ డాక్టరు పేరు అరేటి సుబ్బారావు నాతోపాటే చదివేడు క్లాసులో కప్పుని కోయడం కూడా చేతనయ్యేది కాదు? లాబ్‌లో కప్పుని పచ్చడి చేసేసేవాడు నీ కాలుకి అపకారం జరగడం నాకిష్టంలేదు" అన్నాడు (అన్నయ్య) సుబ్బారావు

"నీదెంత గొప్ప మనసన్నయ్యా" అంది సుందరి అతని చేతిని తనవడిలోకి తీసుకుంటూను.

"నన్ను పూర్తిగా అర్థంచేసుకున్నదానివి నీలాంటి చెల్లెలు దొరకడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను" అన్నాడు.

రిక్షా లకడికాపూల్ చేరుతోంది.

"అన్నయ్యా, అక్కడ చూడు. ఎవరో డాక్టరున్నాడు" అంది సుందరి!


"వుంటాడమ్మా, కానీ ప్రయోజనం ఏమిటి? ఈ డాక్టరు సంగతి నీకు తెలీదు. నీలాంటి అందమైన ఆడపిల్లల్ని చూస్తే ఆ డాక్టర్‌కి బాగాపిచ్చి. వాడు నీకేసి ఆకలిగాచూస్తే నేను భరించలేను" అన్నాడు అన్నయ్య) సుబ్బారావు

"కంటికి రెప్పలా కాపాడే నీలాంటి అన్న దొరకడం నిజంగా నా పూర్వజన్మ సుకృతం" అంది సుందరి.

రిక్షా ఎట్టకేలకు పంజగుట్టనించి హిమాయత్‌నగర్ చేరింది. (పంజగుట్టనించి ఆటో ఎక్కితే

మరువలేను

-రామకృష్ణ



అది కోసం అతాడు రూపాయల దూరంగా పాతకులు గమనించాలి)

డాక్టర్ పరీక్షచేసి (సుందరి కాలుకి) ముల్లుని ఆపరేట్ చేసి తీసేసి బాండేజీ కట్టి ఇంజక్షన్ చేసాడు.

ఆమెని బయటకి తీసుకొచ్చాడు. అదే రిక్షాని ఆట్టిపెట్టాడు (అన్నయ్య) సుబ్బారావు.

"ఆటోలో పోదాం అన్నయ్యా. వానకూడా వచ్చేలావుంది" అంది సుందరి.

"వద్దమ్మా. ఆటో ఎక్కితే నీకాలు అదురుతుంది. అదికాక అంతదూరం నించి వచ్చిన ఈ ముసలి రిక్షావాడిని ఇలాగే వదిలివెళ్ళడానికి నా మనస్సాక్షి అంగీకరించడంలేదు నాకసలే సామాజిక స్పృహ ఎక్కువ" అని చెప్పాడు.

రిక్షా కదిలింది.

"చలిగా వుందన్నయ్యా" అంది సుందరి.

"కాస్త నాకు దగ్గరగా జరిగి కూర్చోతల్లీ వెచ్చగా వుంటుంది" అన్నాడు

రిక్షా వ దగజాలు వేళ్ళేసరికి వాన మొదలైంది వాన జోరుకి వాళ్ళు తడిసి పోతున్నారు

"బాబూ, వాన ఎక్కువవుతోంది కాస్త పరదా కట్టెయ్ బాబూ" అని రిక్షావాడికి చెప్పాడు సుబ్బారావు రిక్షాకి పరదా కట్టబడింది.

* * *

సొంత చెల్లెలు చిట్టి ముచ్చటపడి సొంత అన్నగారైన సుబ్బారావుని సినిమాకి తీసుకెళ్ళమని అడిగింది

"నన్నూ రికే చంపక సంపూర్ణ రామాయణం సినిమాకి పక్కింటి బామ్మగారితో పోవే" అన్నాడు సుబ్బారావు

"ఎందుకే వాడ్ని ప్రతిదీ అడిగి నోరు పాడు చేసుకొంటావు" తల్లి కోప్పడింది చిట్టిని.

చిట్టి చిన్న మొహం చేసుకొని లోపలికి వెళ్ళి పోయింది.

ఆ మధ్యాహ్నం టివోలి థియేటర్లో 'బ్లో హాట్ బ్లో కోల్డ్' సుందరితో సుబ్బారావు హాట్‌గా సినిమా చూస్తుండగా సుందరి మెల్లగా "అన్నయ్యా" అని పిలిచింది సుందరి.

"ఏమిటమ్మా"

"నీక్కాకపోతే ఎవరికి చెప్పుకోనన్నయ్యా యస్. బి. హెచ్ ప్రసాద్ లేడూ..."

"కాలనీలో అందరూ గొట్టంగాడంటారు వాడేనా?"

"అవును బ్యాంకులో పని చేస్తాడు. నాకూ రోజూ ఉత్తరాలు రాస్తునాడు పెళ్ళిచేసుకోమంటున్నాడు" చెప్పింది సుందరి

"వదిమ్మా, వద్దు, నువ్వు నాకు చెప్పడం చాలా మంచిదైంది. వాడొట్టి దౌర్భాగ్యుడు శిశు హంతకుడు"

"శిశు హంతకుడా?"

"అవునమ్మా, ఓ అమ్మాయినిలాగే ప్రేమించి కడుపొచ్చే అబార్షన్ చేయించాడు. వాడు శిశు హంతకుడు కాదంటావా?"

"అబ్బ ఘోరం" అంది సుందరి

"ఏమిటమ్మా!"

"ఈ ఆలోచనలవల్లననుకుంటాను. నా గుండె బరువుగా, ఏదో నొప్పిగా అనిపిస్తోంది" చెప్పింది సుందరి

"ఇక్కడేనా?" ఆమె గుండెలపైన చెయ్యి వేసి నిమరడం మొదలుపెట్టాడు సుబ్బారావు

* * *

సుబ్బారావు లాల్చీ వేసుకొన్నాడు. పైజామా ధరించాడు. మెడలో కండువా. గెడ్డం మాసిపోయింది.

ఆరోజు సుందరి పెళ్ళి సుబ్బారావు భారంగా అడుగులువేస్తూ సుందరి కూర్చున్న గదిలోకి వచ్చాడు. అతన్ని చూసి సుందరి విస్తుపోయింది.

"ఏ అన్నయ్యా బ్లడ్ కాన్సర్‌గాని వచ్చిందా?" ఆందోళనగా అడిగింది.

"అవునమ్మా. కేన్సర్ కంటే పెద్ద రోగమే. అయినా నిన్ను ఆశీర్వదించాలని వచ్చాను" అన్నాడు సుబ్బారావు బొంగురుపోతున్న గొంతుతో

సుందరి అతని దగ్గరగా వచ్చి నిలబడింది.

ఆమె భుజాలపైన చేతులువేసి దగ్గరగా తీసుకుని ఆమె నుదురుపైన ముద్దుపెట్టుకున్నాడు. సుందరి కళ్ళలో నీరు తిరిగింది.

"నీ పెళ్ళి జరిగిపోయినా, మన మధ్యబంధాన్ని ఎవరూ తెంచలేరు చెల్లీ" అంటూ సుందరిని గాఢంగా తన గుండెలకి హత్తుకున్నాడు. సుందరి బరువైన గుండెలు అతని ఛాతికి మెత్తగా తగులుతున్నాయి.

"వెళ్ళొస్తానమ్మా" అన్నాడు సుబ్బారావు

"అదేమిటన్నయ్యా, నా మెడలో డాక్టర్ వెంకోజీ తాళికట్టేవరకూ వుండవా?" అడిగింది సుందరి.

"వద్దమ్మా ఏదు పచ్చని పెళ్ళి పందిరిలో నీ పెళ్ళి జరుగుతుండగా నా ప్రాణంపోతే నీ పెళ్ళి ఆగిపోతుంది అలా జరిగితే నా ఆత్మకి శాంతి వుండదు నీ వెక్కడున్నా సుఖంగా వుండాలన్నదే నా కోరిక శెలవు తల్లీ" అన్నాడు.

సుబ్బారావు నిరాశతో భారంగా అడుగులు వేస్తూ వెళ్ళిపోతుంటే సుందరి కళ్ళనీరు తుడుచు



## రాతు

ఓ ప్రకటన ఇలా వుంది.


"బాబూ! నువ్వు ఇల్లువదిలి వెళ్ళిపోయినప్పట్నుంచీ నేను, మీ అమ్మ కడుపునిండా తిని కంటినిండా నిద్రపోతున్నాము మీ అమ్మ ఆరోగ్యం బాగా కుదుటపడింది నువు ఇకనుంచీ ఎక్కడైనా తిరుగు గాని ఇంటికిమాత్రం రాకు."

ఇట్లు
కుటుంబరావు

-శివశంకర్ (హైదరాబాద్

సంబోధన

-మల్లిక్





# పుస్తక సమీక్ష

## రాగం

రచయిత ఎస్. ఎస్. రెడ్డి; ప్రచురణ-మూసీ పబ్లికేషన్స్, హైదరాబాదు ప్రతులకు - కాకతీయ పబ్లికేషన్స్, 3-4-424/5, నారాయణగూడ, హైదరాబాదు-500029 పేజీలు-50, వెల-రూ 116

ఆంధ్రభూమి, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి భారతి మూసీ యోజన, ప్రగతి, ప్రభావత్ పత్రికల్లో ప్రచురించబడిన కవితల సంపుటి 'పరాగం' రెండేళ్ళకే నూరేళ్ళునిండిన సుగాత్రి దివ్యస్మృతి చిహ్నంలో అంకితము చేయబడింది పరాగం.

అబిడ్స్ అందాలను వర్ణిస్తున్నప్పుడు మన దేశ రాజధాని క్రొత్త ఢిల్లీ ఆధునిక నగరాలైన పారిస్, హాంకాంగ్ కవిత్వానికి ఒక క్రొత్త వచనమిచ్చారా కవి

"అనుభవాల చేపాలని
మరగించి
వేయడం కల్పనతోను కవిత్వం
ప్రకృతికి కొలమానం
అంకెలంకెలు లేదు
ప్రజల నొసళ్ళపై
ప్రతిఫలిస్తున్న
కళల అంకం" అంటారు శ్రీ రెడ్డి బ్రెడ్‌సలాడ్ అను కవితలో.

"డొనేషన్ల బ్రెడ్‌తో
సలాడ్ విందు
చేసుకుంటున్నవి స్కూళ్ళు"
అంటూ విద్యా సంస్థల ధనార్జన విధానాలను వర్ణిస్తారు.

అన్ని రచనలలోకి మణిపూస లాంటిది జ్ఞాపకాల భాష్యాలు

"రెండు వసంతాల సిరి
చిరునవ్వుల పన్నీటి జల్లు
అమృత్ జిలిబిలి పల్కులు
అందించిపోయింది-అర్చన
మా చిట్టితల్లి" అంటూ జ్ఞాపకాల భాష్యాలు రాలుస్తున్నారు 'కవి లోని మనిషి శ్రీ ఎస్.ఎస్ రెడ్డి

## జగద్గురు శ్రీ శంకరాచార్య

రచన 'కావలిపాటి', వెల : రెండు రూపాయలు. ప్రతులకు : కె యస్ ప్రకాశరావు, భారతి బుక్ హౌస్, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రక్కన, ఏలూరు-534002

అద్వయిత మత స్థాపకుడు కవితా దురీణుడయిన జగద్గురు శంకరాచార్యుల జీవితగాథను సంగ్రహంగా యీ పుస్తకంలో పొందుపరిచారు అందరికీ అర్థమయే సరళమయిన భాషలో ఆ మహానుభావుని జీవిత సంగ్రహాన్ని అందించి పఠితలకు ఎంతో మేలుచేశారు

## యోగదర్శని

(త్రైమాస పత్రిక)

సంపాదకుడు : వాసిలి వసంత కుమార్. ప్రచురణ : మాస్టర్ సి.వి.వి. యోగా స్కూల్, 1-1-694/2/A, గాంధీనగర్, హైదరాబాద్-500380.

విడి ప్రతి : అయిదు రూపాయలు. సంవత్సర చందా : ఇరవై రూపాయలు.

యోగసాధన చేయాలనుకునే వారికోసం హైదరాబాద్‌లో నెలకొల్పబడిన మాస్టర్ సి వి వి. యోగా స్కూల్‌వారిచే ప్రచురింపబడుతున్న ఈ త్రైమాస పత్రికలో యిందుకు సంబంధించిన ఎన్నో ఆసక్తికరమయిన విశేషాలు, వ్యాసాలు వున్నాయి

—జగన్ ❋

---

కొంటూ నిలబడిపోయింది.

* * *

తండ్రిపేరు మధుసూదనరావు

తల్లిపేరు ప్రసూనమ్మ.

వాళ్ళ ఏకైక కుమార్తె పేరు లావణ్య.

సుబ్బారావు హడావిడిగా రావడం చూసి సంతోషంగా లావణ్య

"అమ్మా, అన్నయ్య వచ్చాడే" అంది.

"నువ్వు వస్తావో రావోనని పిచ్చిపిల్ల భయపడిపోతోంది నాయనా ఓ పక్క వాన, అవతల పరీక్షకు టైం అయిపోతోంది" ప్రసూనమ్మ అంటోంది.

"పిడుగులుపడుతూన్న వాన పడుతూన్నా వస్తానని లావణ్యకి తెలుసుకదమ్మా" అన్నాడు (అన్నయ్య) సుబ్బారావు.

"పదన్నయ్యా టైం అవుతోంది" అంది లావణ్య సుబ్బారావు అనబడే ఆ అన్నయ్యతో లావణ్య పరీక్ష రాయడానికి గొడుగుతో బయలుదేరింది. ఓ చేత్తో గొడుగుని పట్టుకుని మరో చేత్తో లావణ్యని పొదవి పట్టుకొని అన్నయ్య సుబ్బారావు నడుస్తున్నాడు

* * *

"ఆపు దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు బేతాళుడు. దిక్కులు పిక్కటిల్లే ఆ అరుపువిని విక్రమార్కుడు స్పృహతప్పి కిందపడిపోయాడు

అదే అదనుగా శవంలోంచి బయటకొచ్చి విక్రమార్కుడి ఆత్మని శవంలో ప్రవేశపెట్టి తను విక్రమార్కుడి శరీరంలోకి పరకాయ ప్రవేశం చేశాడు బేతాళుడు

అప్పుడు శవంలోని విక్రమార్కుడు

"ఇదేమిటి బేతాళా ఇది దారుణమైన అన్యాయం" అని అరిచాడు.

"అన్యాయంలేదూ, నిన్యాయంలేదు చందు సోంబాబు కథ విన్నాక పరిస్థితులిలా తారుమారు కావడం సహజమే అన్నాడు. ఇకనించి కథలు చెప్పే డ్యూటీ నీదే" బేతాళుడు శవాన్ని భుజాన వేసుకొని. హుషారుగానడవడం మొదలుపెట్టాడు

అప్పుడు-

"బేతాళా, అయితే నీకు శ్రమ తెలికుండా ఓ కథ చెప్పనా?" శవంలోని విక్రమార్కుడు ఏడుపు గొంతుతో అడిగాడు.

"కథ వినడానికి నాకేం అభ్యంతరం లేదు కానీ చందుసోంబాబు రాసిన కథ మాత్రంచెప్పకు ఆ కథ వింటే మళ్ళీ నాకు ఆశవమే 'గతి' అవుతుంది" అన్నాడు బేతాళుడు.

శవంలోని విక్రమార్కుడు కథ చెప్పడం మొదలుపెట్టాడు......

బేతాళుడు కథ వింటూ స్మశానంవేపు నడుస్తున్నాడు ❋

### మనవి

ఈ కథ ఎవరినీ ఉద్దేశించి రాసింది కాదు నిండు అక్కచెల్లెళ్ళని నిరాదరణతో చూసే కొందరు అన్నయ్యలకి గుణపాఠం కోసం రాసిన వ్యంగ్య రచన ఇది అపార్థం చేసుకోవద్దని పాఠకులకు మనవి

మీ

చందుసోంబాబు.